**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.దిలీప్.బి.భోస్లే**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ.రామలింగేశ్వర రావు**

**సివిల్ మిస్లేనియస్ అప్పీలు సంఖ్య 148/2015.**

**తీర్పు:-**

(గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ దిలీప్ బి.భోస్లే గారిచే వెలువరించబడెను)

అప్పీలుదారు తరపు న్యాయవాది శ్రీమతి వి.ఉమాదేవి మరియు ప్రతివాది తరపు సీనియర్ న్యాయవాది శ్రీ.వి.ఎల్.ఎన్.జి.కె.మూర్తి యొక్క వాదనలు విన్నాము.

2. III అదనపు జిల్లా జడ్జి, తిరుపతి వారు ఐ.ఏ.సంఖ్య.49/2015.లో ఓ.ఎస్.13/2015 కేసులో తేది.10-03-2015 నాడు పై అప్లికేషనులో జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలు చేయబడెను. ప్రతివాది వేసిన అప్లికేషన్ ఆమోదించబడెను. మరియు అప్పీలు దార్లు రూ.80,97,830-88 పైసలు బ్యాంక్ గ్యారంటీని, ఏ బ్యాంక్ నుండైన, ప్రతివాది కంపెనీకి ఏర్పాటు చేయాలని ఆదేశించబడిరి. అట్టి బ్యాంక్ గ్యారంటీని తేది.24-03-2015. నాడు లేక ఆ తేదీకి ముందుగానే ఇవ్వాలనియు, బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని పక్షంలో తీర్పుకుముందే అప్పీలుదారు కంపెనీని జప్తు చేస్తే ఉత్తర్వు జారీ చేయబడును.

3. నిన్నఈ అప్పీలును విన్నాము. అలా విను సమయమున, సఖ్యమైన పరిష్కారము కొరకు కొన్ని ప్రతిపాదనలు బహిరంగ కోర్టులో ఇరు వైపుల మార్చుకొనిరి.దాని కొనసాగింపుగా ఛైర్మన్ వినోద్ కుమార్ బైడ్, మరియు అప్పీలుదారు కంపెనీ డైరక్టర్ వై.రవీందర్ రెడ్డిల రికార్డులో 2 ప్రమాణ పత్రములు ప్రవేశ పెట్టిరి. వారి ప్రమాణ పత్రము ఐదవ పేరాగ్రాఫ్ లో, వారు మూడు నెలలోకోసారి 25 లక్షల రూపాయలను కట్టేదరని, మిగతా పైకమును III అదనపు జిల్లా జడ్జి, తిరుపతి వారి అక్కౌంటుకు నాల్గవ వాయిదా క్రింద

కట్టేదమని ఒప్పుకోనిరి.కాగా, అప్పీలుదారుడు కట్టే మొత్తము పైకము రూ.80.97 లక్షలు ఉండును.వారు తేది.25-03-2015 నాడు వేసిన రెండు ప్రమాణ పత్రములను రికార్డులో జతపరచి అప్పీలుదారు కంపెనీ యొక్క ఛైర్మన్ మరియు డైరక్టర్ వ్రాసి ఇచ్చిన హామీలను అంగీకరించితిమి.

4. సూచన ప్రకారము అప్పీలుదారు న్యాయవాది చెప్పినదేమనగా, అప్పీలు దారుడు పైన చెప్పిన విధముగా ప్రతినెలా 10వ తారీకు గానీ, 10వ తారీఖుకు ముందు గానీ, ఏప్రియల్ 2015 నుండి ప్రారంభించి, పైకమును జమ చేయవలెను. ఆమె స్టేట్ మెంట్ అంగీకరించబడెను.

5. ఈ పరిస్థితులలో అప్పీలుదారుడు ముందు చెప్పిన విధముగా తేది.10-07-2015. గానీ,లేదా అంతకు ముందుగానే అట్టి పైకమును, కట్టవలెనని ఆదేశించబడెను. ఒకవేళ అప్పీలుదార్లు ఏ ఒక్క వాయిదానైనాను ముందు చెప్పిన విధముగా కట్టలేకపోతే, ఏ జాతీయ బ్యాంకుదైన గ్యారంటీని,సూటులో మొత్తము క్లెయిమ్ చేయబడిన పైకమునకు, వాయిదా కట్టలేకపోయినప్పటి నుండి, ఒక నెలలోపు ఏర్పాటు చేయవలెను.

6. ఫలితముగా, ప్రస్తుత అప్పీలులో వివాదాస్పదముగా చూపబడిన, తేది.10-03-2015న జారీ చేయబడిన ఉత్తర్వు రద్దు చేయబడెను.ఈ ఉత్తర్వుననుసరించి సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడెను.ఇతర పిటిషన్లు, ఏవైనా ఉంటే, అవి కూడా పరిష్కరించబడెను.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

**న్యాయమూర్తి దిలీప్ బి.భోసలే**

తేదీ: 26.03.2015 **న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వర రావు**

గమనిక:రేపటికి కాపీని జారీ చేయవలెను.

బి/ఓ.టిజెఎంఆర్